## రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి

❖ మోతిలాల్ నాయక్ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్



**దశ, ఓయూ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13 నదిల్ సుక్ నగర్ లో పదివేల మంది విద్యార్థులతో నిరుద్యోగ మార్చ్ ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ తెలిపారు . ఈ మేరకు ఓయూ లోని ప్రధాన లైబ్రరీ ఆవరణలో విద్యార్థులు నిరుద్యోగ మార్చ్ కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో చర్చించి ఉద్యోగ నోటిఫికేషన్ ను విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న టీజీపీఎస్సీని, 15న అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**దశ, మర్కుక్:** మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు వలకంటి మమత,సురేష్, గాడిపల్లి తరభాయి,ఇంటి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి,పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో డేగల నర్సింలు,ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్ .డేగల స్వామి , లెక్కల సాయిలు,స్వామి ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్వారెడ్డిపల్లిలో దొంగతనం

6 గురు నిందితులని పట్టుకున్న పోలీసులు



**దశ, కల్వకుర్తి :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి 27న సర్వారెడ్డిపల్లి గ్రామంలో చిన్న పుల్లయ్య ఇంటిపై జరిగిన దొంగతనం పోలీసులు ఛేదించారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి మీడియాకు వివరాలు ఇచ్చారు. వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి దర్యాప్తులో సీసీ ఫుటేజ్, టెక్నాలజీ సహాయంతో మారుతి ఎక్స్‌ప్రెస్ రెడ్ కార్ గుర్తించి, శ్రీశైలం ఎక్స్‌రోడ్ దగ్గర ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వివరాలు కొలుకులపల్లి పల్లి నాగేష్ (హోటల్ వర్కర్, బేగంపేట నివాసి, స్వగ్రామం కొండారెడ్డిపల్లి).పుట్ట వెంకటయ్య (వంటల మాస్టర్, సర్వారెడ్డిపల్లి).ఎనుముల జంగయ్య (ట్రాక్టర్ డ్రైవర్, వెల్దండ మండలం గుండాల గ్రామం).కుంచపు సైదులు (డ్రైవర్, కొండారెడ్డిపల్లి).పేరుమల్ల రామస్వామి, దొడ్డి యాదయ్య (కూలీలు, గుండాల గ్రామం).వీరు విచారణలో వంగూరు దొంగతనానికి ఒప్పుకున్నారు. ముగ్గురు కొండారెడ్డిపల్లి, ముగ్గురు గుండాలకు చెందినవారు. దొంగతనంలో రూ.4.10 లక్షలు, పావు తులం బంగారం కొట్టారు. ఇతర దొంగతనాలు అచ్చంపేటలో ఫిబ్రవరి 26న రెడ్డమ్మని సైదులు హాజీపూర్ ఇంట్లో రూ.5.80 లక్షలు, ఆరు తులాల బంగారం దొంగిలించారు.

# ఇరాన్ పై యుద్ధాన్ని అమెరికా, ఇజ్రాయిల్ లు ఆపాలి




❖ సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక.


**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఇరాన్ పై యుద్ధాన్ని అమెరికా, ఇజ్రాయిల్ లు ఆపాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్ చేసింది. సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని కోరుతూ సూర్యాపేట కొత్త బస్టాండ్ దగ్గర సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య మాట్లాడుతూ అమెరికా అమానుషంగా పిల్లలపై దాడులను, పాఠశాలలపై దాడులను చేస్తూ యుద్ధనీతిని వదిలేసి దేశాలపైన ఆధిపత్యం కోసం జరిపేటువంటి దాడిని వెంటనే ఆపి శాంతి వాతావరణము కల్పించాలని, దీనిని భారత ప్రభుత్వం కూడా ఖచ్చితంగా ఖండించి ప్రపంచశాంతిని కాంక్షించాలని సూచించారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మండారి డేవిడ్ కుమార్, మాట్లాడుతూ ఇందన వనరులపై ఆధిపత్యం కొనసాగించడం కోసం మాత్రమే ఈ ఆటవిక దాడి ఇరాన్ పై జరగడం చాలా విచారకరం. సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంటనే అ మానుష దాడులను ఆపి శాంతి వాతావరణం కల్పించాలని కోరారు. అబ్దుల్ కరీం మాట్లాడుతూ అమెరికా అన్ని దేశాలపై ఆధిపత్యం కొనసాగించాలని దేశ సార్వభౌమాధికారాల మీద దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య మాట్లాడుతూ యుద్ధం తగదు ,శాంతి మాత్రమే ప్రపంచ అభివృద్ధికి పరిష్కారమని యుద్ధాన్ని వెంటనే ఆపేసి చర్చలు జరిపి శాంతిని పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎస్ నాయకుడు వీరన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, దళిత బహుజన మహాసభ నాయకులు వెంకట్ యాదవ్, రైతాంగ నాయకులు మాధవ రెడ్డి, డీటీఎఫ్ నాయకులు కే యోగానంద చారి, సి హెచ్.వెంకటయ్య, రాంసింగ్, షేక్ ఉమర్, టీపీఎఫ్ నాయకులుకోటయ్య, బుద్ధ సత్యనారాయణ, పీడీఎస్ యు నాయకుడు భరత్, పి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

❖ వరంగల్ సిపి

**దశ, హనుమకొండ:** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## గొట్టిపర్తి లో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

❖ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి..
❖ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న

**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం నాడు 2024 25 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఉంచుకొని ఉదయం పూటనే తమ పనులను ముగించుకొని ఉపాధి హామీ పనులకు వెళ్లాలని సూచించారు. ఉపాధి కూలీలకు వెంట వెంటనే పేమెంట్ చేయాలని, ఉపాధి హామీ పని జరిగేటప్పుడు కూలీలకు సౌకర్యం కల్పించాలని ఉపాధి హామీ అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏపీవో కృష్ణ, టి ఏ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ మన అందరి లక్ష్యం




❖ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి
❖ భారత్ ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మారాలి: మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్ వెంకటరమణారెడ్డి.

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ జాతీయ సేవ పథకం కోఆర్డినేటర్ ఆర్ వెంకటనారాయణ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని 163 ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవారుతాయని అన్నారు. యువతతోనే భారతదేశం అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ నైపుణ్యాల దేశంగా మారనుందని ప్రపంచానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదగాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ ప్రోత్సాహంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి, నాగార్జున, ఎస్వీ డిగ్రీ కళాశాలలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.102 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు విద్యార్థులను వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు, కళాశాల వైస్ చైర్మన్ కే. రాజేందర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, దూరదర్శన్ జిల్లా స్టాపర్ జె అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ఎస్ఆర్ కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎఐసి కోఆర్డినేటర్ కవిత, రజిత, నలిని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష




**దశ, సిద్దిపేట్:** సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు.
గడ్డం అనిల్ కుమార్ , తండ్రి వెంకటయ్య , నాచారుపల్లి నివాసం, సిద్ధిపేట జిల్లాఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ళ ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ళ కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వంటిమామిడి మార్కెట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ




**దశ, ములుగు:** సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. రష్మీ పెరుమాళ్, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు, రాజీవ్ రహదారిపై ప్రయాణికులకు రైతులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా గురువారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ యం. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో, వంటిమామిడి మార్కెట్ ప్రాంతంలో గజ్వేల్ ట్రాఫిక్, గజ్వేల్ రూరల్, గౌరారం, ములుగు పోలీసులు సంయుక్తంగా ట్రాఫిక్ క్లియర్ చేశారు. రాజీవ్ రహదారిపై వాహనదారులకు, ముఖ్యంగా మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ గజ్వేల్ రూరల్ సిఐలను ఏసీపీ సుమన్ కుమార్ ఆదేశించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సైలకు సూచించారు. రోడ్డు నియమాలు పాటించని వాహనదారులకు ఈ సందర్భంగా జరిమానాలు విధించారనీ తెలిపారు. ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, గజ్వేల్ రూరల్ సిఐ రవి కుమార్,రాజు, ఎస్సైలు కరుణాకర్ రెడ్డి, దామోదర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డగోలుగా కలప స్మగ్లింగ్

- రాత్రి వేళల్లో చెట్లను నరకడం, టాక్టర్లలో డంపు చేయడం ఈ స్మగ్లర్లకు అలవాటుగా
- రాజకీయ ముసుగులో ఈ తతంగం



**దశ, నిజామాబాద్:** అటవీ ప్రాంతాల్లో చెట్ల నరికివేతతో వృక్షాలు కనిపిస్తున్నాయి. స్మగ్లర్ల గుడ్డలు వేటు తో పెద్ద పెద్ద చెట్లు నేల కొరగుతున్నాయి. రాత్రి వేళలో జరుగుతున్నాయి. అటవీ శాఖ అధికారులు తమకేమీ పట్టించుకోనట్టుగా వ్యవరించడంతో ఈ తతంగం కొనసాగుతుంది. స్మగ్లర్లు, అటవీశాఖ అధికారులు కలిసి కలప స్మగ్లింగ్ కు అవకాశం ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అటవీ ప్రాంతాలను కబ్జా గురైనప్పటికీ పట్టించుకోని అధికారులు, ఇటు అటవి సంపదను కూడా పట్టించుకున్న పాపను పోవడం లేదు. రాత్రి వేళల్లో చెట్లను నరకడం, టాక్టర్లలో డంపు చేయడం ఈ స్మగ్లర్లకు అలవాటుగా మారిపోయింది.

అటు అటవీశాఖ అధికారులు కానీ, పోలీస్ శాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపాలు పోవడం లేదు. కల్ప తరలిపోతున్న వీరు ఆ దిశగా దృష్టి సారించలేం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్ని, బాన్సువాడ, కోనాపూర్, హనుమాజిపేట్, బడాపాడు, రుద్రూర్, ప్రాంతాల నుండి కల్ప స్మగ్లింగ్ జరుగుతున్నట్లు సమాచారం. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరుడు ఈ వ్యాపకాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని కల్ప స్మగ్లింగ్కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పేరును చెప్పుకొని సదరు నాయకుడు తనకున్న వ్యాపారాన్ని నెరవేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాజకీయ ముసుగుల జరుగుతున్న ఈ తతంగం అటవీ ప్రాంతాల్లో వృక్షాలను తెగ నరికేసే స్థాయికి వచ్చింది.అధికారులు పట్టించుకోకపోవడమా..? పోలీసు అధికారులు అటువైపుగా అదృష్ట సాధించకపోవడమా...? ఏదో ఏమో కానీ వీరి దందా మాత్రం కొనసాగుతోంది.

అటవీ ప్రాంతాలలోని విలువైన టేకు, ఇతర చెట్లను కలప స్మగ్లర్లు ఇష్టం వచ్చినట్లు నరుకుతున్నారు. పట్టపగలే నెంబర్ ప్లేట్లు లేని బండ్లపై వచ్చి కలప దుంగలను కొడుతున్నారు. పగలు సేకరించిన కలపను అటవీ ప్రాంతాల్లోనే దాచి అర్ధ రాత్రులు అక్రమంగా తరలిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ తంతు సాగుతున్నప్పటికీ ఫారెస్ట్ ఆఫీసర్లు మాత్రం తమకేమీ పట్టదు అన్నట్లుగా వ్యవరిస్తున్నారు. ఫీల్ వెరిఫికేషన్ కు దూరంగా ఉంటూ కార్యాలయాల్లోనే కాలక్షేపం చేస్తున్నారని అటవీ శాఖ అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు.విలువైన కలప నరికివేత అక్రమ రవాణాలో స్థానికంగా ఉన్న ఓ చోటా లీడర్ స్మగ్లర్ ను మించిపోయాడు. బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలలో సంచరిస్తున్న ఓ కలప స్మగ్లింగ్ ముఠా దమ్ముంటే పట్టుకోండి అంటూ ఫారెస్ట్, పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు సవాల్ విసురుతున్నారు.

గత కొంతకాలంగా ఈ మండలంలో సంచరిస్తున్న ఈ ముఠా సభ్యులు విలువైన కలప దుంగలను రాత్రికి రాత్రే తరలిస్తున్నారుఈ క్రమంలో కేవలం ఫారెస్ట్ భూముల్లోని చెట్లను మాత్రమే కాకుండా పొలాల వద్ద ఏపుగా పెరిగిన రైతులకు చెందిన టేకు చెట్లను సైతం నయానో బయానో చెల్లించిఎత్తుకెళ్తున్నారు. పొలం గట్ల వెంబడి పలువురు రైతులకు చెందిన ఏపుగా పెరిగిన కలప చెట్లను దుంగలుగ కొట్టి ఎత్తుకెళ్తున్నారు. ఓవైపు ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో అటవీ సంపదను పెంపొందించే ప్రయత్నం చేస్తుంటే కలప స్మగ్లింగ్ జీవనాధారంగా ఎంచుకున్న కొందరు ఇష్టం వచ్చినట్లు అడవుల నరుకుతున్నారు.దీంతో అడవుల నరికివేత వన్యప్రాణులకు ముప్పుగా మారింది.ఈ క్రమంలో ఆహారం నీరు దొరకక వన్యప్రాణులు సమీప గ్రామాలలోకి వస్తూ వేటగాళ్ల ఉచ్చులో పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో జింకలు, దుప్పులు వంటి వాటిని యువత కాపాడి ఫారెస్ట్ అధికారులకు అప్పచెప్పుతున్నారు. కానీ వెలుగులోకి రాకుండా వన్యప్రాణులు ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. అటవీ సంపద రక్షణ పట్ల ఫారెస్ట్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఫీల్ వర్క్ కు దూరంగా ఉంటూ ఎక్కువ భాగం ఆఫీస్ పనులకే పరిమితమయ్యారన్న వాదనలు లేకపోలేదు. అడవుల నరికివేత వన్యప్రాణుల వేట వంటి తదితర విషయాల్లో ఎవరైనా సమాచారం ఇస్తే తప్ప దాడులు జరపడం లేదన్న అపవాదు మూటగట్టుకుంటున్నారు.

అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బిచ్కుంద మండలంలో గతంలో ఓ రెండు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అడవులను ధ్వంసం చేసి భూమి చదును చేశారు. అయితే ఇలాంటి ఘటనలు మండలంలో అనేక చోట్ల జరుగుతున్నాయని అటవీ సంపద రక్షణతో పాటు వన్యప్రాణులు, అటవీ భూముల సంరక్షణకు ఫారెస్ట్ అధికారులు మరిన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ నెంబర్ 2 స్కూల్ లో పదవ తరగతి పరీక్షలకు సన్నదమవుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ లు మాట్లాడుతూ విద్యారులు ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.10 వ తరగతి లో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5116 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు యమా సంతోష్ మాట్లాడుతూ స్కూల్ లో విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయురాలు కోరిక మేరకు ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తికి రెండు రోజుల కస్టడీ జైలు శిక్ష



**దశ,సిద్దిపేట్:** సిద్ధిపేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. రూరల్ ఎస్సై రాజేష్,సమక్షంలో చేపట్టిన తనిఖీలలో బొర్రోజు రాజు చారి (35), మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, నిందితుడికి రెండు రోజుల కస్టడీ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రాజేష్, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ, ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల ప్రాణనష్టం నివారించలేని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

# కళాకారుడు బబ్బూరి చంద్రమౌళి అకాల మరణం

- చేబర్తి గ్రామంలో విషాద ఛాయలు



**దశ, మర్కుక్:** సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు బాగోతాల గురువు బబ్బూరి చంద్రమౌళి (56) అకాల మరణం స్థానిక కళారంగానికి తీరని లోటుగా మారింది. గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతున్న ఆయనగురువారంమధ్యాహ్నం కన్నుమూశారు. ఆయన మరణవార్తతెలిసిగ్రామస్తులు, కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. బబ్బూరి చంద్రమౌళి చిన్ననాటి నుంచే జానపద, పౌరాణిక కళారూపాలపై ఆసక్తి పెంచుకొని బాగోతాలలో గురువుగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఎల్లమ్మ ఆటలో పరశురాముని వేషధారణలో ఆయన చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునేవి. ఆయన వేషధారణ, సంభాషణ తీరు, భావప్రకటనలో ప్రత్యేకత ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోమంచిపేరుప్రఖ్యాతలు సంపాదించారు. అలాగే సమ్మక్క-సారక్క బాగోతం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భాగవతం వంటి పౌరాణిక ప్రదర్శనల్లో గురువుగా వ్యవహరిస్తూ అనేకమంది యువ కళాకారులకు శిక్షణ ఇచ్చారు.గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ కళలను పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. చేబర్తిగ్రామంలోబాగోతాలంటేనే బబ్బూరి చంద్రమౌళి అనే ముద్ర ఏర్పడేలా ఆయన సేవలు అందించారు. చంద్రమౌళి మృతి పట్ల గ్రామ పౌరాణిక కళాకారులు, గ్రామ పెద్దలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కళాసేవలు చిరస్మరణీయమని, గ్రామీణ జానపద కళారూపాల అభివృద్ధికి ఆయన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# వందేమాతరం విజేతలుగా కౌటిల్య విద్యార్థులు




**దశ, వరంగల్:** వందేమాతరం 15వ సెలబ్రేషన్స్ ను పురస్కరించుకొని భారత వికాస్ పరిషత్ వారు నిర్వహించిన వ్యాసరచన ,చిత్రలేఖనం, వకృత్వము వంటి పోటీలలో వరంగల్ కరీమాబాద్ ప్రాంతానికి చెందిన న్యూ కౌటిల్యాస్ సెయింట్ కామన్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ఎం పూర్వజ మౌర్య 9వ,పి యశ్వంత్ 9వ,ఏ హాసిని 10వ ప్రథమ ,ఎం సాయి రూపిని 8 వ,ఎం ప్రకీర్తి 10వ,కే సహస్ర సాయి 9వ ద్వితీయ,కే ప్రవర్ష 10 వ,పి లాస్య 8 వ,కే మనస్విని 8వ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ వందేమాతరం భారత వికాస్ పరిషత్ వారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇటీవల పోటీలను నిర్వహించారని మరియు విజేతలకు బుధవారం రోజున కాకతీయ యూనివర్సిటీ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి, మరియు బీవీపీ తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు నాగశేకర గుప్త చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూపోటీ ఏదైనా యోగా, టాలెంట్ టెస్టులు,వ్యాసరచన,జ్ఞాపక శక్తి ,భగవద్గీత శ్లోకాలు, ఆటలు పాటల పోటీలు ఏవైనా తమ పాఠశాల విద్యార్థులు అలవోకగా విజయం సాధిస్తారని విద్యార్థులను కొనియాడారు...ఈ కార్యక్రమంలో కాజీపేట హనుమకొండ వరంగల్ ప్రాంత విద్యార్థులు పోటీలలో పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలో బహుమతులను గెలుచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**దశ, దౌల్తాబాద్:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గజ్జల కనకరాజు సార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు ఉపాధ్యాయుల పాత్రను తెలుసుకునే విధంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఎంఈఓ గా జగదీష్, హెచ్ఎం గా అభిరామ్, ఉపాధ్యాయులుగా కృతిక్, చరణ్, అయాన్ ,గాయత్రి, మధుశ్రీ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఉపాధ్యాయులు యశోద పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు

# రాజ్యసభ సీట్లలో బీసీలకు అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం

- తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్



**దశ, వరంగల్:** తెలంగాణలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను బీసీ వర్గాలకు కేటాయించాలన్న డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం బీసీలు ఉన్నప్పటికీ, వారికి రాజ్యసభ వంటి అత్యున్నత శాసనసభలో తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సామాజిక న్యాయం, సమానత్వం అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు బీసీల న్యాయమైన డిమాండ్‌ను పెడచెవిన పెట్టడం విచారకరమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో బీసీల అభ్యున్నతికి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని ఆయన మండిపడ్డారు. రాజ్యసభలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వారి సమస్యలు జాతీయ స్థాయిలో ప్రస్తావించబడే అవకాశం ఉంటుందని గుజ్జ సత్యం పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీ వర్గాలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను బీసీలకు కేటాయించడం సామాజిక న్యాయానికి అనుగుణమైన నిర్ణయం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం వల్ల బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని పునర్విమర్శించి భవిష్యత్తులో రాజ్యసభ సహా కీలక పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయిని భరత్ డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# స్మార్ట్ ఫోన్ తో జనాభా గణన

- మే 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న ఈ తొలి దశ గణన.
- స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ల ద్వారా డిజిటల్ రూపంలోకి



**దశ, హైదరాబాద్:** భారతదేశ పరిపాలనా చరిత్రలో అత్యంత కీలకమైన జనాభా గణన ప్రక్రియ ఈసారి సరికొత్త రూపు సంతరించుకోబోతోంది. తెలంగాణ ఈ బృహత్తర కార్యక్రమానికి సర్వసన్నద్ధమైంది. దశాబ్దాలుగా కాగితం, కలంతో సాగుతున్న ఈ సంప్రదాయ ప్రక్రియ, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ల ద్వారా డిజిటల్ రూపంలోకి మారుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న ఈ తొలి దశ గణన కేవలం అంకెలను సేకరించడం మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ఒక దిక్సూచిగా మారనుంది.జనగణనలో భాగంగా మే 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు, కట్టడాల వివరాలను నమోదు చేస్తారు. ప్రభుత్వం నియమించిన గణకులు ప్రతి ఇంటికీ వెళ్లి, ఆ ఇంటి రకం, వసతులు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను సేకరిస్తారు. మారుమూల గిరిజన తండాల నుంచి హైటెక్ సిటీలోని బహుళ అంతస్తుల భవనాల వరకు ఏ ఒక్క కట్టడాన్ని వదలకుండా లెక్కించాలని ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.ఈసారి జనగణనలో ప్రధాన ఆకర్షణ డిజిటల్ విధానం. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని వివరాలను నేరుగా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం సేకరించిన వెంటనే సర్వర్‌లోకి చేరుతుంది, తద్వారా గతంలో ఎదురైన డేటా ఎంట్రీ జాప్యం, తప్పులకు ఆస్కారం ఉండదు. ఆధునిక యుగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం 'సెల్ఫ్‌ఎన్యూమరేషన్' పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తోంది. మే 11 కంటే 15 రోజుల ముందు నుంచే పౌరులు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇది విద్యావంతులు, పట్టణ వాసులకు సమయం ఆదా చేయడమే కాకుండా, గోప్యతను కూడా కాపాడుతుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఎన్యూమరేటర్లకు యాప్ వాడకంపై, డేటా సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా భౌగోళిక సరిహద్దులను ముందే ఖరారు చేశారు.జనాభా గణన కేవలం జనాభాను లెక్కించడం మాత్రమే కాదు. ఇది ఒక రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతులను ప్రతిబింబిస్తుంది. డిజిటల్ డేటా వల్ల రాష్ట్రంలో ఎన్ని పేద కుటుంబాలు ఉన్నాయి, తాగునీరు, గ్యాస్ కనెక్షన్ వంటి సదుపాయాలు ఎంత మందికి అందుతున్నాయి అనే అంశాలపై కచ్చితమైన అంకెలు వస్తాయి. దీనివల్ల సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చు. జనాభా నిష్పత్తిని బట్టి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల్లో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయి.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com